# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 59 | పేజీలు: 4 | వెల: 4/- | శుక్రవారం ● 20, సెప్టెంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




## సిఎంను కలిసిన స్పెయిన్ రాయబారి

హైదరాబాద్,సెప్టెంబర్19(నమస్తే ఉదయం): సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని స్పెయిన్ రాయబారి జువాన్ ఆంటోనియో మార్చ్ పుజోల్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ ఆయనను శాలువాతో సత్కరించారు. తెలంగాణలో వివిధ అభివృద్ధి అంశాలు, పెట్టుబడులు వీరిమధ్య చర్చకు వచ్చాయి.

# స్కిల్ వర్సిటీని మీరే నడపాలి!

## మీ చేతుల్లో పెడుతున్నా.. మీ బ్రాండ్ వాల్యూను యూనివర్సిటీకీ తీసుకురావాలి

- వర్సిటీ బోర్డు చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రాతో సీఎం రేవంత్‌రెడ్డి
- సచివాలయంలో బోర్డు ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం
- యూనివర్సిటీ కార్పస్‌కు సహకరించాలి
- భవన నిర్మాణాల్లో భాగస్వాములు కావాలి
- శిక్షణ పొందిన వాళ్లకు మీరే ఉద్యోగాలివ్వాలి
- స్పోర్ట్స్ వర్సిటీకి బడ్జెట్లో వెయ్యి కోట్లు!: సీఎం
- వచ్చే నెల నుంచే గచ్చిబౌలిలో స్కిల్ తరగతులు
- హెల్త్ కేర్, లాజిస్టిక్స్, ఈ-కామర్స్‌లో కోర్సులు
- 2 నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు అర్హులైన వారందరికీ ఇవ్వాలి: సీఎం






హైదరాబాద్,సెప్టెంబర్19(నమస్తే ఉదయం): రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామికవేత్తలు, అధికారులకు పిలుపునిచ్చారు. ఆ బాధ్యతను యూనివర్సిటీ బోర్డుకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డు ప్రతినిధులతో పాటు రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం సచివాలయంలో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, యూనివర్సిటీ బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రా, కో చైర్మన్ శ్రీనిరాజు, బోర్డు సభ్యులు పి.దేవయ్య, సుచిత్రా ఎల్లా, సతీషరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్‌తో పాటు హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి, ఇతర పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారిశ్రామికవేత్తలను ఉద్దేశిస్తూ మాట్లాడారు. వీలైనంత వేగంగా తమ ఆలోచనలను ఆచరణలోకి తెచ్చామని, ఇకపై యూనివర్సిటీ బాధ్యతను బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రాకు అప్పగిస్తున్నామని చెప్పారు. ఈ రంగంలో అనుభవంతో పాటు ప్రత్యేక గుర్తింపు ఉన్న మహీంద్రా మిగతా.. 2లో



## ఎన్నికల కమిషనర్‌గా కుముదిని బాధ్యతలు

హైదరాబాద్,సెప్టెంబర్19(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమితులైన ఐఏఎస్ అధికారి రాణి కుముదిని బాధ్యతలు స్వీకరించారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన రాణి కుముదిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పనిచేసి గత జులైలో పదవీ విరమణ పొందారు. రాణి కుముదిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రెడ్రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం మాసబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఎస్ఈసీగా ఆమె బాధ్యతలు చేపట్టారు. మూడేళ్లపాటు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా కొనసాగనున్నారు.




## సిఎంకు కూనంనేని విరాళం అందచేత

### సింగరేణి సంస్థ పదికోట్ల చెక్కు

హైదరాబాద్,సెప్టెంబర్19 (నమస్తే ఉదయం): ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.2లక్షల 50 వేలు విరాళంగా సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావు అందజేసారు. సిఎం రేవంత్‌ను కలిసిన కూనంనేని చెక్కును స్వయంగా అందచేశారు. ముఖ్య మంత్రి సహాయనిధికి రూ.10కోట్ల 25లక్షల 65వేల 273 విరాళంగా సింగరేణి సంస్థ అందజేసింది. ఉపముఖ్య మంత్రి భట్టితో కలిసి సంస్థ తరపున ముఖ్యమంత్రికి చెక్ ను సంస్థ ఎండీ బలరాం, ఎమ్మెల్యే, కార్మిక సంఘాల నేతలు అందజేసారు.

## దసరా సెలవులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

- అక్టోబర్ 12న దసరా పండుగ
- అక్టోబర్ 2 నుంచి 10వ తేదీ వరకు బతుకమ్మ పండుగ
- అక్టోబర్ 2 నుంచి 14వ తేదీ వరకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్,సెప్టెంబర్19(నమస్తే ఉదయం): తెలంగాణలో పాఠశాలలకు దసరా సెలవులను ప్రకటించారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి 14 వరకు స్కూళ్లకు దసరా సెలవు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 12న దసరా పండుగ ఉంది. 15వ తేదీ నుంచి యథావిధిగా పాఠశాలలు తెరుచుకుంటాయని ఉత్తర్వుల్లో పేర్కొంది.దసరా పర్వదినానికి ముందు తెలంగాణలో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగ ఉంటుంది. అక్టోబర్ 2న ఎంగిలిపూల బతుకమ్మ పండుగతో ప్రారంభమై, దుర్గాష్టమి రోజున సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. దసరాకు రెండు రోజుల ముందు సద్దుల బతుకమ్మ పండుగ ఉంటుంది.




## అక్టోబరు రెండో తేదీ నుంచి రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ

- రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై కసరత్తు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్19(నమస్తే ఉదయం): రేషన్ కార్డులు జారీకి పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల కోసం అక్టోబరు రెండో తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సీఎం సూచించారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ మిగతా.. 2లో



## ఆర్టికల్ 370కి పాక్ సమర్ధనా..?

- కాంగ్రెస్, పాక్ విధానాలు ఒక్కటే
- ఘాటుగా స్పందించిన హోంమంత్రి అమిత్ షా

శ్రీనగర్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం): జమ్ము కశ్మీర్‌లో 370 ఆర్టికల్ పునరుద్దరణపై పాక్ మంత్రి సమర్ధనను కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా గట్టిగా విమర్శించారు. పాకిస్థాన్ రక్షణ మంత్రి ప్రకటనతో కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏంటో మరోసారి స్పష్టమైంది. కశ్మీర్ విషయంలో ఆ రెండు మిగతా.. 2లో

## 15 ఏళ్లు దాటిన వాహనాలు తుక్కుకిందకే..!

- ముసాయిదా సిద్దం చేస్తున్న ప్రభుత్వం
- కేంద్ర మార్గదర్శకాల మేరకు నిర్ణయం

హైదరాబాద్,సెప్టెంబర్19(నమస్తే ఉదయం): తెలంగాణలో 15ఏళ్లు దాటిన వాహనాలను తక్కు కింద మార్చేందుకు రంగం సిద్ధమవుతోంది. విపరీతమైన వాయు, శబ్ద కాలుష్యాన్ని నియత్రించేందుకు తెలంగాణ మిగతా.. 2లో



## రాహుల్ వదిలిన బాణాన్ని నేను



- అధిష్టానం కోరుకున్నట్లుగా పనిచేస్తా
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,సెప్టెంబర్19(నమస్తే ఉదయం): వెనుకబడిన వర్గాల విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. తన కార్యవర్గంలో 60శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అవకాశం కల్పిస్తానన్నారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు హనుమంతరావు ఆధ్వ ర్యంలో రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహేశ్ కుమార్ గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. మిగతా.. 2లో




## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

### వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలి

### అధికారులకు సిఎస్ శాంతికుమారి ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్19(నమస్తే ఉదయం): కొడంగల్, మధిర నియోజకవర్గం, లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలని అధికారులను సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పర్యవేక్షణ కోసం ఏర్పాటైన మేనేజ్‌మెంట్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కొడంగల్, మధిర నియోజకవర్గం, లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ మిగతా.. 2లో



## ప్రజాభవన్ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

- రైతులను ఎక్కడిక్కడే అరెస్ట్ చేసి తరలింపు
- ప్రభుత్వతీరును దుయ్యబట్టిన హరీష్ రావు

హైదరాబాద్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం): రుణమాఫీ కోరుతూ పలువురు రైతులు ప్రజాభవన్ ముట్టడికి చేసిన యత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఎక్కడిక్కడ వారిని అరెస్ట్ చేశారు. జిల్లాల నుంచి కొందరు వచ్చేందుకు ప్రయత్నిం చగా వారిని కూడా అరెస్ట్ చేసి తరలించారు. అయితే దీనిని బిఆర్ఎస్ ఖండించింది. రుణమాఫీ మిగతా.. 2లో

## చేసిన అవినీతిని కప్పపుచ్చుకునే ధోరణి

- అన్ని రంగాల్లోనూ అవినీతి కార్యక్రమాలే
- మిషన్ భగీరథలో 15 నుంచి 20 వేల కోట్ల అవినీతి
- 53 శాతం ఇళ్లకు మంచి నీళ్లు రావడం లేదు
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి..అప్పులు
- విపక్ష పార్టీ తీరుపై ఘాటు విమర్శలు చేసిన పొంగులేటి

వరంగల్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం): తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీలు తమపై విమర్శలు చేస్తున్నారని విపక్ష పార్టీపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. పని చేస్తున్న కాంగ్రెస్‌పై గత పాలకులు బట్టకాల్చి మీద వేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో మంత్రులు దామోదర్ రెడ్డి, కొండా సురేఖలతో కలసి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వం చేసిన అవినీతిని కప్పిపుచ్చు కోవడానికే తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలే కాదు.. ఇవ్వని హామీలను కూడా రేవంత్ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఉందన్నారు. మిషన్ భగీరథపై సర్వే చేస్తే 53 శాతం ఇళ్లకు మంచి నీళ్లు రావడం లేదని తేలిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. మిగతా.. 2లో





## మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు భక్తి శ్రద్ధలతో ప్రజలందరూ జరుపుకోవాలి

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం):** సర్వ మానవాళి శ్రేయస్సు కోసం శాంతిని నెలకొల్పేందుకు కారణ జన్ముడిగా మహమ్మద్ ప్రవక్త జన్మించడాని, ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర, సోదరీమణులందరికీ అందరికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దెగదీశ్వర్ గౌడ్ మిలాద్ - ఉన్-నబీ శుభాకాంక్షలు తెలియచేసారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన "మిలాద్-ఉన్- నబీ"ని పురస్కరించుకుని గురువారం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, కేటీఆర్ నగర్, పీజేఆర్ నగర్ నందు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని ముస్లిం మైనారిటీ సోదరులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దొడ్ల రామకృష్ణ గౌడ్, పట్వారీ శశిధర్, డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, నవాజ్, రెహ్మాన్, అనిల్ యాదవ్, సంగమేష్, రాజు, శ్రీనివాస్, రాజు, రవి, మహిళలు మనెమ్మ, దుర్గ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా సమస్య పరిష్కరించాలి

**మల్లేపల్లి, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం):** మల్లేపల్లి గోకుల్ నగర్ ప్రాంతంలో మంచినీటి సరఫరాలో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని దీంతో తాము తీవ్ర ఇబ్బందుల గురవుతున్నామని స్థానిక గోకుల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహర్షి రెడ్ హిల్స్ జలమండలి డివిజన్ జీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. తమ ప్రాంతంలో నీటి సరఫరా ప్రెజర్‌తో రావడంలేదని, సమయం కూడా తక్కువగా ఇస్తున్నారని దీంతో నీటి సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు. తమకు జలమండలి సరఫరా చేస్తే నీటి వినియోగం తప్ప ప్రత్యాన్యం బోర్లు లేవని అందుకోసం జరమండలి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తమకు నీటి సరఫరా సక్రమంగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

## చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యసంరక్షణే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ పద్మజా రమణ

**రాజేంద్ర నగర్, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ మాసం , ప్రసన్న కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు పద్మజా రమణ, సిడిపిఓ కవిత హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యసంరక్షణే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలకు శ్రీకారం చూడుతున్నాయన్నారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించడంతో పాటు పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నాయి. కానీ సరైన అవగాహన లేకపోవడం, పేదరికం కారణంగా చాలా



మంది పోషకాహార లోపంతో పలు రుగ్మతల బారిన పడుతున్నార న్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మాధురి, జయశ్రీ, కోమల్, పద్మజా, ఉమారాణి, డాక్టర్ విజయ పూర్ణిమ, డాక్టర్ వందన రాజన్ అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో ఘనంగా మీలాద్ నబి జన్మదిన వేడుకలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మిలాద్ నబి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ డివిజన్ ఎంఐఎం అధ్యక్షులు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు మూర్తుజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహ్మద్



ప్రవక్త సందేశం అనుసరణీయమన్నారు.

ఈ సందర్భంగా ముస్లిం సోదరులు రాజేంద్రనగర్, బుద్వేల్, డైరీ ఫారం, చింతల్ మెట్, ఉప్పరపల్లి, నౌ నంబర్ ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆషికా, రసూల్ భీ, మౌజుద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టికల్ 370కి పాక్ సమర్థనా..?

(మొదటి పేజీ తరువాయి)

ఒకేవిధమైన ఏజెండా, ఉద్దేశంతో ఉన్నాయని అమిత్ షా స్పష్టం చేశారు. గత కొన్నేళ్లుగా విపక్ష నేత రాహుల్ గాంధీ దేశ వ్యతిరేక శక్తులకు అండగా నిలబడుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. పాకిస్థాన్‌పై భారత దేశం చేసిన ఎయిర్ స్ట్రయిక్స్ సర్జికల్ దాడులకు సంబంధించి రుజువు అడిగి భారత సైన్యాన్ని కించపరిచాడని మండిపడ్డారు. దేశ ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు.దేశ వ్యతిరేక శక్తులతో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ చేతులు కలుపుతూనే ఉందని అమిత్ షా విమర్శించారు.

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీ బిజీగా ఉన్నాయి. ఎన్నికల ప్రచారంలో ఆర్టికల్ 370 చర్చకు వచ్చింది. ఆర్టికల్ 370 రద్దు చేస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ హామీ ఇస్తోంది. ఎన్సీ వాదనలతో పాకిస్థాన్ ఏకీభవించింది. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ, కాంగ్రెస్, పాకిస్థాన్ అవలంబిస్తోన్న విధానాలను కేంద్ర ప్రభుత్వం తప్పు పట్టింది.జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ విషయంలో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీ వైఖరితో ఏకీభవిస్తున్నామని పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా స్పష్టం చేశారు.

కశ్మీర్‌లో కూటమి గెలిచే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 పునరుద్ధరణ గురించి నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ప్రకటన చేసింది. ఆ అంశంపై కాంగ్రెస్ పార్టీ స్పందించలేదు. పాకిస్థాన్ రక్షణ మంత్రి మాత్రం కాంగ్రెస్ పార్టీని కలిపి మాట్లాడారు. ఆ అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఉందనే విషయాన్ని మరచిపోయారని గుర్తుచేశారు. ఆర్టికల్ 370ని పునరుద్ధరించబోమని తేల్చి చెప్పారు. కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో అణచి వేస్తామని అమిత్ షా స్పష్టం చేశారు.

## ప్రజాభవన్ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

కాలేదన్న ఆవేదనతో రైతులందరూ సంఘటితమై ఛలో ప్రజా భవన్‌కు పిలుపునిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి వణుకుపుట్టిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులను, రైతు సంఘాల నాయకులను ఎక్కడికక్కడ పోలీసు స్టేషన్లలో నిర్బంధిస్తూ వారిపై కక్ష తీర్చుకుంటున్నదని మండిపడ్డారు. రుణమాఫీ కోసం పోరుబాట పట్టిన రైతన్నలను అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య. బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. అరెస్టులు చేసిన రైతులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. మాది ఆంక్షలు లేని ప్రభుత్వం, కంచెలు లేని ప్రభుత్వం, ప్రజా పాలన అంటూ డబ్బా కొట్టుకునే రేవంత్ రెడ్డి ఇదేంది..? ప్రజా భవన్ చుట్టూ ఎందుకు ఇన్ని బారికేడ్లు..? ఎందుకు ఇన్ని ఆంక్షలు..? ప్రజాభవన్‌కు రైతులు తరలివస్తున్నారంటే సీఎంకు ఎందుకు అంత భయం..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా మొదలైన రైతుల ఉద్యమాన్ని ఎదుర్కోవడం అంటే.. రాజకీయంగా వెకిలి మకిలి, చిల్లర వ్యాఖ్యలు చేసినంత సులువు కాదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రుణమాఫీ ఏమైందని నిలదీసేందుకు వస్తున్న రైతులకు ఏమని సమాధానం చెబుతావు..? రేవంత్ రెడ్డి.. రైతులందరికి 2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి, మాట తప్పావు. ఇప్పుడది నీకు, నీ ప్రభుత్వానికి ఉరితాడు కాబోతున్నది. రుణమాఫీ చేసి తీరేదాకా, నిన్ను బీఆర్ఎస్ పార్టీ వదిలిపెట్టదు, తెలంగాణ రైతాంగం వదిలిపెట్టదు. రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం.. చరిత్రలో ఏనాడూ బాగుపడలేదు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## స్కిల్ వర్సిటీని మీరే నడపాలి!

(మొదటి పేజీ తరువాయి)

ఆనంద్ స్కిల్స్ యూనివర్సిటీకి తన బ్రాండ్ ఇమేజీని తీసుకువస్తారనే నమ్మకం ఉందని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు, ప్రముఖ కంపెనీలు ఈ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని, యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించేందుకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున యూనివర్సిటీకి 150 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. తెలంగాణలోని పారిశ్రామికవేత్తలు స్కిల్స్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని, యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీలో భవనాల నిర్మాణానికి సహకరించాలని కోరారు.

దాతల పేర్లను లేదా వారి కంపెనీల పేర్లను ఈ భవనాలకు పెట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వచ్చే ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ లక్ష్యంగా.. తమ ప్రభుత్వం ఇప్పటి నుంచే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై దృష్టి సారిస్తుందని చెప్పారు. 200 ఎకరాల్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పి.. 2028 ఒలింపిక్స్‌లో ఇండియాకు గోల్డ్ మెడల్ తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణను అందిస్తామని ప్రకటించారు. యూనివర్సిటీ అభివృద్ధిలోనూ పాలుపంచుకోవాలని ముఖ్యమంత్రి పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల ఇబ్బంది లేదని, రూ.3 లక్షల కోట్ల బడ్జెట్లో వెయ్యి కోట్లు ఖర్చయినా భరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆర్థిక సహకారానికి మించి, రాష్ట్రంలోని అందరు పారిశ్రామికవేత్తలు ఆశించినంత చొరవ ప్రదర్శించాలని.. తగిన భాగస్వామ్యం, బాధ్యతలను పంచుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు.

డిగ్రీలు, పీజీ పట్టాలు ఉంటే సరిపోదని, ఇంజనీరింగ్ పూర్తి చేసిన లక్షల మంది యువకులు ఒక ఉద్యోగం ఇప్పించండని తన వద్దకువస్తున్నారని ముఖ్యమంత్రి తనకు ఎదురైన కొన్ని అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఏటా లక్షల మంది యువకులు డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారని, అందరూ ఉద్యోగాలు సాధించలేక పోతున్నారని చెప్పారు. మరోవైపు పరిశ్రమల అవసరాలకు సరిపడే మానవ వనరుల



కొరత ఉందని ప్రస్తావించారు. ఈ అంతరాన్ని తొలిగించేందుకు స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పాలనే ఆలోచన చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అందరికీ సరిపడేన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఉండవని, వివిధ రంగాలతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్చుకుంటే యువత ఉపాధికి ఢోకా ఉండదని చెప్పారు.

### పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకుందని చెప్పారు. ఇప్పటికే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు. సీఎం ఆలోచనల మేరకు త్వరలోనే స్కిల్ యూనివర్సిటీలో కొత్త కోర్సులు ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు.

### అందుకే ఒప్పుకున్నా: మహీంద్రా

తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన గొప్పదని యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. విజన్ ఉన్న సమర్థ నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి అంటూ కొనియాడారు. అందుకే యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్‌గా ఉండాలని సీఎం కోరగానే ఒప్పుకోవాల్సి వచ్చిందన్నారు. యువతను నిపుణులుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆలోచించిన తీరులోనే దార్శనికత ఉందని అభినందించారు. ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించే గమ్యస్థానంగా తెలంగాణ నిలబడుతుందనడంలో సందేహం లేదన్నారు. సీఎం కల నిజం కావాలని, ఆయన ఆశయం నెరవేరాలని ఆకాంక్షించారు.

### వచ్చే నెల నుంచే కోర్సులు

స్కిల్స్ యూనివర్సిటీ దసరా తర్వాత కోర్సులు ఈ ప్రారంభించాలని యూనివర్సిటీ బోర్డు నిర్ణయించింది. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ(ఈఎసిఐ)లో తాత్కాలికంగా కోర్సులను నిర్వహించనుంది. హెల్త్ కేర్, ఈ-కామర్స్, లాజిస్టిక్స్ కోర్సులను ప్రారంభించనుంది. ఈ కోర్సుల నిర్వహణకు అపోలోతో పాటు ఏఐజీ, లెన్స్ కార్ట్, ఫ్లిఫ్ కార్ట్, అమెజాన్, ఆల్కార్గో, ప్రొ కనెక్ట్, ఓ9 సొల్యూషన్స్ కంపెనీలు ముందుకొచ్చాయి. తొలి ఏడాది రెండు వేల మందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు.

## 15 ఏళ్లు దాటిన వాహనాలు తుక్కుకిందకే..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2025, జనవరి ఒకటవ తేదీ నుంచి ప్రమాదకరమైన మరియు కాలుష్యకారక వాహనాలను స్క్రాప్‌కు పంపాలని నిర్ణయించింది. 15 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వాహనాలు....అవసరమైన ఫిట్‌నెస్ పరీక్షల్లో ఫెయిల్ అయితే... ఆ వాహనాలకు ఇకపై రిజిస్ట్రేషన్ చేయరు. రోడ్లపై తిరిగేందుకు ఆ వాహనాలకు అనుమతి ఉండదు. వెహికల్ ఫిట్‌నెస్ పరీక్షలో పాసయితే... గ్రీన్ ట్యాక్స్ చెల్లించి... మూడు నుంచి ఐదేళ్లు అదనంగా నడుపుకోవచ్చు. ఫిట్‌నెస్ టెస్ట్‌లో ఫెయిల్ అయిన వాహనాలు మాత్రం స్క్రాప్‌కే. అలా కాదని... ఆ వాహనాలను రోడ్డెక్కిస్తే... అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు. తెలంగాణలో ప్రస్తుతం 15ఏళ్లు పైబడిన వాహనాలు 30లక్షలకుపైగా ఉన్నాయి. అందులో గ్రేటర్ హైదరాబాద్‌లోనే 20లక్షలకుపైగా వాహనాలు ఉన్నాయి. వాటిలో 15 లక్షలు బైక్‌లు కాగా.. మూడున్నర లక్షల కార్లు, లక్ష గూడ్స్ క్యారేజీలు, 20వేల ఆటో రిక్షాలు ఉన్నాయి. రవాణా శాఖ ఇప్పటికే స్క్రాపేజ్ విధానానికి సంబంధించిన ముసాయిదాను సిద్ధం చేసి... ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. ప్రస్తుతం ఢిల్లీలో మాత్రమే 15ఏళ్లు దాటిన వాహనాలను రోడ్లపైకి అనుమతించడం లేదు. అయితే.. కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌తోపాటు అనేక రాష్ట్రాలు తెలంగాణ తరహాలోనే త్వరలోనే ఈ విధానాన్ని అమలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నాయి.

దాదాపు వెయ్యి ఆర్టీసీ బస్సులు స్క్రాప్‌కు వెళ్లాల్సిన కేటగిరిలో ఉన్నాయి. అంతేకాదు... దాదాపు 2వేల స్కూల్ బస్సులు కూడా 15ఏళ్లు పైబడినవే. అందుకే.. తెలంగాణ ప్రభుత్వం పాత వాహనాల స్క్రాపింగ్‌ను ప్రోత్సహించేందుకు పన్ను రాయితీని పరిశీలిస్తోంది. పాత వాహనాలు తక్కుకు ఇచ్చేసి.. కొత్త వాహనాలను కొనుగోలు చేసే క్రమంలో... మోటారు వాహనాల పన్నుపై 10 శాతం నుంచి 15 శాతం వరకు రాయితీని అందించాలని కూడా తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. స్క్రాపేజ్ విధానానికి సంబంధించిన ముసాయిదాను ఇప్పటికే సమర్పించామని... రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఆమోదించే అవకాశం ఉందని రవాణా శాఖ అంటోంది. ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాత... ఈ విధానం అమల్లోకి వస్తుందని. వాహన స్క్రాపింగ్ ప్రారంభమవుతుందని ట్రాన్స్‌పోర్ట్ అధికారులు చెప్తున్నారు. వాహనాల స్క్రాపింగ్ కోసం ఇప్పటికే మూడు కంపెనీలు ముందుకొచ్చాయన్నారు. కాలుష్య కారకమైన వాహనాలను, రోడ్డుపై నడిపేందుకు అర్హత లేని వాహనాలను తొలగించడమే తమ లక్ష్యమని అంటున్నారు ట్రాన్స్‌పోర్ట్ అధికారులు. ప్రభుత్వ శాఖలోని 15ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సున వాహనాలకు సంబంధించి ఖిం శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ ఆటో, మోటర్ వెల్ఫేర్ యూనియన్ డిమాండ్ చేస్తోంది. జీహెచ్ఎంసీలో ఆటో టిప్పర్లు, అంబులెన్సులు, ÷రిరజన్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రభుత్వ వాహనాలు పొగను వెదజల్లుతూ రోడ్లపై తిరుగుతున్నాయి. 15ఏళ్ల దాటిన ప్రైవేట్ వాహనాలను రద్దు చేసినట్టే... ప్రభుత్వ వాహనాలను కూడా స్క్రాప్‌కు పంపాలని కోరుతున్నారు. 15ఏళ్లు దాటిన వాహనాలతో రోడ్డుప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రిత్వ శాఖ చెప్తోంది. 2022లో... 15 ఏళ్లు దాటిన వాహనాల వల్ల... రాష్ట్రంలో 1306 ప్రమాదాలు జరిగాయని తెలిపింది. ఆ ప్రమాదాల్లో 418 మంది మరణించగా... 1100 మందికిపైగా గాయపడ్డారని నివేదిక ఇచ్చింది. ఞాత ఆటోమొబైల్స్.. ముఖ్యంగా 15ఏళ్లు పైబడిన వాహనాల్లో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తు తుంటాయని రోడ్ సేఫ్టీ అధికారులు చెప్తున్నారు. బ్రేక్ ఫెయిలవడం వంటివి ఎక్కువగా జరుగుతాయంటు న్నారు. అంతేకాదు క్లచ్‌లు కూడా గట్టిగా మారతాయి, గేర్లు మార్చడం కష్టంగా మారుతుంది. అలాంటప్పుడు... వాహనం ఆగిపోతుంది. లేదా వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కనుక... వీలైనంత వరకు కాలం చెల్లిన వాహనాలు నడకపకపోవడమే ఉత్తమం అని రోడ్ సేఫ్టీ నిపుణులు అంటున్నారు.

## అక్టోబరు రెండో తేదీ నుంచి రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి)

కార్డుల జారీకి సంబంధించి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేదానిపై కసరత్తు చేశారు. ఈ అంశంపై త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు.

సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, సంగీత సత్యనారాయణ, మాణిక్ రాజ్, రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు, పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ వదిలిన బాణాన్ని నేను

(మొదటి పేజీ తరువాయి)

పలువురు మంత్రులు, ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు, కమిషన్ ఛైర్మన్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ... బీసీల కులగణన గురించి భాజపా, భారాస చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. ఆ రెండు పార్టీలకు బీసీల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. తాను రాహుల్ గాంధీ వదలిన బాణాన్ని చెప్పిన ఆయన.. అధిష్ఠానం కోరుకున్నట్లుగా నడుచుకుంటానని స్పష్టం చేశారు. సెక్రటేరియేట్ ఎదుట ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ అంటున్నారని, ఇక భారాస అధికారంలోకి రావడం కలేనని ఎద్దేవా చేశారు. గత పదేళ్ల పాలనలో తెలంగాణ తల్లి ఎందుకు గుర్తు రాలేదని నిలదీశారు. బడుగు బలహీన వర్గాల మద్దతుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న ఆయన.. వారందర్నీ గుండెల్లో పెట్టుకొని వారి కలలను నిజం చేస్తూ ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కులాలను పక్కన పెట్టి, బీసీలంతా ఐక్యంగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు.

## చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునే ధోరణి

(మొదటి పేజీ తరువాయి)

రూ.73 వేలకోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించామన్నారు. రూ. 18 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశామన్నారు. అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ పక్కాగా జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఇరిగేషన్‌లో రూ. లక్ష కోట్లు, మిషన్ భగీరథ పేరుతో రూ. 15 నుంచి 20 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని మంత్రి పొంగులేటి ఆరోపించారు.

బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఏమీ చేయలేదని విమర్శించారు. ఈ నెలాఖరులో గానీ.. వచ్చే నెల మొదటి వారంలో కానీ అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. దార్శనికత ఉండాలి కానీ.. అవకాశవాదం ఉండకూడ దన్నారు. ఓరుగల్లు అభివృద్ధిని గత పాలకులు పట్టించు కోలేదని మంత్రి విమర్శించారు. రాష్ట్రంలో రూ. 650 కోట్లు విద్య కోసం ఖర్చుచేసి తమ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. 119 నియోజక వర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ని కట్టించబోతున్నామని మంత్రి చెప్పారు. 25 ఎకరాలలో ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ని నిర్మిస్తున్నామని అన్నారు.

రూ.110 కోట్లతో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. ప్రతిపక్షంగా చెప్పుకుంటున్న వారు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి జీర్ణించుకోలేక పోతున్నారని.. అందుకే ప్రతి దాన్ని రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి విమర్శించారు.

వారి ప్రభుత్వ హయాంలో వారు చేసి చేసిన తప్పులు.. ఇప్పుడూ జరుగుతున్నాయనే భ్రమలో బ్రతుకుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలనుద్దేశించి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎద్దేవా చేశారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలల నిర్మాణ పనులను వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పరిపాలనా అనుమతుల కోసం ప్రతిపాదనలు సమర్పించేందుకు అనుసరించాల్సిన విధానాలు, ప్రతిపాదనల పక్రియకు నోడల్ విభాగం ఖరారుపై చర్చించారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ, రెసిడెన్షియల్ పాఠశాలలకు భూములు కేటాయించడంపై సమావేశంలో చర్చించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రతివారం సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్‌రాజు, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, బి వెంకటేశం, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణభాస్కర్, ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## బహదూర్ గూడ అంబేద్కర్ యూత్ వినాయకుడి లడ్డు లక్ష యాభై వేలకు సొంతం చేసుకున్న యాదయ్య గౌడ్

**శంషాబాద్, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం):** శంషాబాద్ మండలం పరిధిలోని బహదూర్ గూడ గ్రామంలోని అంబేద్కర్ యూత్ గణనాథుని లడ్డును కమ్మదనం యాదయ్య గౌడ్ 150000 రూపాయలకు సొంతం చేసుకున్నారు. గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం చేతిలోని లడ్డు వేలం పాట నిర్వహించారు. పోటాపోటీ వేలంపాటలో కమ్మదనం యాదయ్య గౌడ్ లక్ష 50 వేల రూపాయలకు



దక్కించుకున్నారు. వేలం పాటలో పాల్గొన్న బాహదూర్గుడ గ్రామానికి చెందిన కమ్మదానం యాదయ్య ఎట్టకేలకు లక్ష యాభై వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమ్మదనం సుజాత వెంకటేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ ఏర్పుల ప్రభాకర్, కుమ్మరి నరసింహ, ఏర్పుల రాజ్ కుమార్, బొబ్బిలి అశోక్,బొబ్బిలి శ్రీనివాస్, అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి లడ్డూను రెండు లక్షలకు ఖరీదు చేసిన కోడిగంటి సత్తిరెడ్డి

**శంషాబాద్, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం):** చిన్న గొల్లపల్లి గ్రామంలో పదకొండు రోజుల పాటు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన వినాయకుడి లడ్డును కొడిగంటి సత్తిరెడ్డి రెండు లక్షల రూపాయలకు సొంతం చేసుకున్నారు. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డు ఏర్పాటుచేసిన గణనాథుని విగ్రహం వద్ద లడ్డును వేలంపాటలో కొనిగంటి సొంతం చేసుకున్నారు. పవిత్రమైన లడ్డూను సొంతం చేసుకోవడానికి పలువురు భక్తులు పోటాపోటీగా వేలం పాటలో



పాల్గొన్నారు. ఎట్టకేలకు ఈ లడ్డును సత్తిరెడ్డి సొంతం చేసుకోగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహించిన వారు ఆయనను ఘనంగా సన్మానించి లడ్డును అప్పగించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## గణనాథుడికి ఘనంగా పూజలు నిర్వహించిన జగదీశ్వర్ గౌడ్

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం):** వినాయక చవితి ఉత్సవాలు పురస్కరించుకుని గురువారం శేరిలింగంపల్లి నియోజక వర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద



నియోజకవర్గ నాయకులు, మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్‌తో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దొడ్ల రామకృష్ణ గౌడ్, పట్వారీ శశిధర్, డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, నవాజ్, రెహ్మాన్, అనిల్ యాదవ్, సంగమేష్, రాజు, శ్రీనివాస్, శివ, రూబిన్, మహిళ నాయకులు శ్రీదేవి, శిరీష సత్తుర్, మనెమ్మ, దుర్గ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రిక్వేస్ట్ బస్‌స్టాప్ వద్ద ఆర్టీసి బస్సులు ఆపాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం):** రిక్వేస్ట్ బస్‌స్టాప్ వద్ద ఆర్టీసి బస్సులు ఆపేలాచర్యలు తీసుకోవాలని కేజీబివి ఉపాధ్యాయులు గురువారం గద్వాల ఆర్టీసి డిఎం మురళి కృష్ణకు వినతిపత్రం అందజేశారు. మల్దకల్ మండల కేంద్రంలోని కేజీబివి పాఠశాల వద్ద బస్సులు ఆపేలా రిక్వేస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని గతంలో ఆర్టీసి అధికారులను కోరడం జరిగిందన్నారు. ఆర్టీసి అధికారులు కేజీబివీ పాఠశాల వద్ద రిక్వేస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేశారు. కాని ఇటీవల కాలంలో ఆర్టీసి డ్రైవర్లు బస్సులు ఆపకుండా వెళు



తున్నారని, దీంతో చాల దూరం కాలినడకన వెళ్లాల్సి వస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. అంతేకాకుండా డ్రైవర్లు మేము బస్సులు ఆపం ఎవరికైనా ఫిర్యాదు చేసుకొండని బెదిరిస్తున్నారని మహిళలు అనిచూడకుండా ఛి వాట్లు పెడుతున్నారని ఆరోపించారు. బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసి డీఎంకు విజ్ఞప్తి చేసినట్లు కేజిబివి ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసి డిఎం రిక్వేస్ట్ బస్ స్టాప్ లో బస్సులు ఆగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రగతి భవన్ ముట్టడికి వెళ్లకుండా కావలి సతీష్‌ను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

**శంషాబాద్,సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం):** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రగతి భవన్ ముట్టడి కోసం వెళ్తున్న శంషాబాద్ మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కావలి సతీష్‌ను శంషాబాద్ పోలీ సులు ముందస్తు అరెస్టు చేశారు. రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా. రైతుబంధు పథకాల అమల్లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనందున ప్రగతి భవన్ ముట్టడించాలని తెలంగాణ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఇచ్చిన పిలుపుమేరకు గురువారం ఆందోళన కార్యక్రమానికి బయలుదేరిన కావలి సతీష్ తో పాటు కార్యకర్తలను. అనుచరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతులను ప్రోత్సహించే పథకాలను నీరు గారుస్తున్నారని కావలి సతీష్ ఆరోపించారు. కెసిఆర్



ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేయకుండా రైతులను మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతులకు మేలు చేసే పథకాలను రాజకీయాలకుఅమలు చేయాలని సతీష్ డిమాండ్ చేశారు. ప్రగతి భవన్ ముట్టడికి బయలుదేరుతున్న తమను అరెస్టు చేయడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వాక్ స్వాతంత్రాన్ని అణిచివేస్తున్నదనిరైతు సమస్యలపై ఆందోళన చేయడానికి వెళుతున్న తమను అడ్డుకోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అణచివేత విధానాల వల్ల ప్రజల్లో రైతుల్లో మరింత ఆగ్రహం వ్యక్తం అవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి రైతుబంధు రైతు బీమా పథకాలను యధావిధిగా అమలు చేయాలని కావలి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భారత వ్యవసాయంలో పురుగుమందులు, జీవ రసాయనాల వాడకంపై మేథోమథనం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో రెండురోజులు భారత వ్యవసాయంలో పురుగు మందులు, జీవ రసాయనల వాడకంపై మేగో మతనం కార్యక్రమంను ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ అఫ్ ఇండియా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ టి టి శారద జయలక్ష్మి ముఖ్య అతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ... ప్రస్తుతం వ్యవసాయంలో పురుగు మందులు విచక్షణ రహితంగా వాడడం వలన చాలా విధాలుగా వాతావరణం, రైతుల ఆరోగ్యం దెబ్బ తింటుందానారు.

కాబట్టి శాస్త్రవేతలు అందరు జీవ సంబంధిత మందులపై పరిశోదనలు చేసి రైతులకు అందించాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ అలాగే డాక్టర్ పి. రఘు రామి రెడ్డి మాట్లాడుతూ.. విశ్వ విద్యాలయం రైతులకు సమగ్ర సస్య రక్షణ పద్ధతులపై వీడియో, ఆడియో మాధ్యామల ద్వారా అందిస్తున్నారు. ప్రస్తుతం రైతులకు డ్రోన్స్ తో పురుగు మందుల పిచికారీ, సస్య రక్షణ పద్ధతులపై అవగాహన కలిపిస్తుందన్నారు. డాక్టర్ బి. శరత్ బాబు (పెసిడెంట్, PPAI)



మాట్లాడుతూ... వ్యవసాయంలో పురుగు మందులతో పాటు జీవ సంబంధిత పురుగు మందుల వాడకం తప్పనిసరి ఎందుకంటే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అవశేషాలు లేని ఆహారం అందించాలంటే. చాలా వరకు తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ లో గత 4-5 సంవత్సరాలనుండి పురుగు మందులు, ఎరువులు విచ్చలవిడిగా వాడడం వలన చాలా వరకు పురుగులు , కలుపు మొక్కలు రోగ నిరోధక శక్తిని పెంచుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టీవీ కేసింగ్, డాక్టర్ ఆర్. జగదీశ్వర్, డాక్టర్ శ్రీనివాస రావు, డాక్టర్ కళ్యాణ్





గోస్వామి, డాక్టర్ త్యాగరాజన్ ( హెడ్, ఇండస్ట్రీస్ ), డాక్టర్ ప్రదీప్ కుల్కర్ని ( ఆదామా ఇండియా లిమిటెడ్ ), డాక్టర్ కె ఆర్ కె రెడ్డి ( శ్రీ. బయోస్తిటిక్స్ ), డాక్టర్ వెంకటేష్ దేవనూరు ( సీఈఓ, అగ్రి లైఫ్ ), డాక్టర్ జలపతి రావు, డాక్టర్ ఎ. స్. రావు ఇతర వ్యవసాయ విశ్వ విద్యలయం ప్రతినిధులు, ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులు బెయర్, సింజెంట, ఆదామా, దానుక, యఫ్. యం. సి, బి. ఎస్. ఫ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేతలు, విద్యార్థులు 120 మంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు గణనాథుడి కృప వల్ల సుభిక్షంగా ఉండాలి

### మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి

### ముత్తయిదువులచే కుంకుమ పూజ చేయడం అభినందనీయం....

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం):** కూకట్ పల్లి నియోజకవర్గం టెంపుల్ బస్ స్టాప్ లో పరిధిలోని కే.పీ.హెచ్.బి. కాలని కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డిఅన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణనాథుని కృపతో రాష్ట్రంలో అన్ని వర్గాలు సుభిక్షంగా ఉండాలని అన్నారు. గణనాథుని కృపా కటాక్షాలతో తెలంగాణ రాష్ట్రంలో కురిసిన వర్షాలకు ఎక్కువ నష్టం జరగకుండా బయట పడగలిగామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కె.పి.హెచ్.బి కాలనీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సనాతన ధర్మాన్ని పెంపొందించే విధంగా మన సాంస్కృతిని గౌరవించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి ఔత్సాహిక కళాకారులో నెలకొన్న సృజనాత్మకతను వెలికితీయడం అభినందనీయమన్నారు. సంస్కృతిని పెంపొందిస్తూనే కళాకారులను ప్రోత్సహించడం ద్వారా మంచిని పెంపొందించడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. గణనాథుని దర్శించుకుని కుంకుమ పూజలు పాల్గొనడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు.







కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి సంజీవ్ రావు, అరవింద్ రెడ్డి, మేకల మైకల్, రేష్మ, రజిత, జోజమ్మ, దేవ సహాయం రవి, లక్ష్మీనారాయణ,అబ్దుల్ బాకీ, గోవింద గౌడ్, కమిటీ సభ్యులు రాజేష్ గౌడ్,లుంగీ రాజు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, రామకృష్ణ రెడ్డి, లక్ష్మీ, ఆర్ కె, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

## కోరమండల్ ఆధునిక పరిశోధన పాలీహౌస్ ప్రారంభం

**సిద్దిపేట, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం):** వ్యవసాయ రంగంలో ప్రముఖ ఫర్టిలైజర్ సంస్థ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సిద్ధిపేట్ జిల్లా శామీర్‌పేట్ దగరల్లోని అన్నసాగర్‌లో కంపెనీ ఆర్అండ్‌డి (R&D) ఫాంలో ఆధునిక పాలీహౌస్‌ను కోరమండల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శంకర సుబ్రహ్మణియన్, జి సువర్ణ, జిల్లా హార్టికల్చర్ డైరెక్టర్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. చీఫ్ ఆపరేటింగ్



ఆఫీసర్ అమిర్ అల్వీ, సేల్స్, మార్కెటింగ్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ మాధబ్ అధికారి, వై ఎస్ ప్రెసిడెంట్, సుబ్బారెడ్డి , బినయ్ కుమార్ ,భాస్కరరెడ్డి అండ్ కంపెనీ సిబ్బంది, రిటైర్డ్ హార్టికల్చర్ కమిషనర్ వెంకట రామిరెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్





సౌమ్య , ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ముఖ్య అతిథి శ్రీ శంకర సుబ్రహ్మణియన్ గారు, కోరమండల్ వ్యవసాయ రంగానికి అందిస్తున్న మద్దతు గురించి మాట్లాడుతూ, "మేము రైతులకు మంచి నాణ్యతా ఉత్పత్తులు మరియు సేవలను అందించడం ద్వారా వారి జీవనోపాధిని మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్నాము" అని చెప్పారు.

మేడమ్ సువర్ణ గారు మాట్లాడుతూ ఈ ఆధునిక పాలీహౌస్‌లో హైడ్రోపోనిక్స్, కోకోపీట్ వంటి పద్ధతులపై ఆధారపడి పోట్ ప్రయోగాలు మరియు ఆధునిక పరీక్షలు జరుగుతాయి. ఇవి ఖచ్చితమైన న్యూట్రియంట్ కేలిబ్రేషన్‌పై దృష్టి పెట్టి నూతన ఉత్పత్తుల పరీక్షలలో కీలకంగా ఉంటాయి అని తెలియచేశారు.

వైస్ ప్రెసిడెంట్ GV సుబ్బారెడ్డి గారు మాట్లాడు తూ నానో ఎరువులు, బయోస్టిములెంట్స్, ద్రవరూప ఎరువులు, నియంత్రిత విడుదల ఎరువులు, పి.జి.ఆర్. వంటి ఉత్పత్తులను పరీక్షించడానికి పాలీహౌస్ ఒక ముఖ్యమైన ప్రదేశం , మా కొరమండెల్ అన్ని విధాలుగా కరోనా సమయంలో రైతులు కష్టపడి పంటలు పండించినందుకు కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమానికి 100కు పైగా రైతులు, చానల్ భాగస్వాములు, కోరోమండల్ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. వారికి పాలీహౌస్‌లోని హైడ్రోపోనిక్స్, కోకోపోనిక్స్ , గ్రీన్ సీకర్, ఎస్‌పిఏడీ మీటర్, కె-మీటర్, రిఫ్రాక్టోమీటర్ వంటి ఆధునిక పరికరాల పరిచయం చేసారు.



## బాల బాలికలు బాలల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి:కోదండపురం ఎస్సై స్వాతి

**ఎర్రవల్లి, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం):**
బాల బాలికలు తమకు ఎదురవుతున్న సమస్యలపై పరిష్కరించుకునేందుకు బాలల చట్టాలపై అవగాహన కలిగి తమను రక్షించుకునే ప్రయత్నం చేయాలని కోదండపురం ఎస్ఐ స్వాతి అన్నారు. ఎర్రవల్లి మండల పరిధిలోని ధర్మవరం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై స్వాతి మాట్లాడుతూ ... బాల బాలికలకు ఎదురయ్యే సమస్యలు, బడి బయట పిల్లలు,బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలల చట్టాలపై అవగాహన కల్పించి, బాల బాలిక ఎలాంటి వేదింపులకు గురికాకుండా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామ కమిటీ సభ్యులకు ఉంటుందని ఆమె అన్నారు.ఆపదలో ఉన్న బాల బాలికలు బాలల నేస్తం అయినటువంటి టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి ఫోన్ చేయాలని గ్రామంలో ఎవరైనా అనాధ పిల్లలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని 0 నుంచి 18 సంవత్సరాలలోపు బాలబాలికలకు ఎలాంటి సమస్య వచ్చినా 1098, 100, టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేయాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్య, డి సి పి యు శివ, సోషల్ వర్కర్ లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బడిబయట పిల్లలపై దృష్టి సారించాలి

**కేటీదొడ్డి,సెప్టెంబర్19(నమస్తే ఉదయం):** బడిబయట పిల్లలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి బడికి వచ్చేందుకు కృషి చేయాలని మండల నోడల్ అధికారి వేంకటేశ్వర్రావు అన్నారు. గురువారం మండలంలోని కుచినెర్ల, సుల్తాన్‌పురం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ



నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోదిస్తున్న విధానంపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మద్యాహ్న భోజనం, పరిశీలించి ఏజెన్సీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. హాజరు శాతం రిజిష్టర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సింహులు, సీఆర్పీ శివరాజ్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## షాట్ సర్క్యూట్‌తో శాంతి స్వామి మందిరం దగ్ధం

**కేటిదొడ్డి,సెప్టెంబర్19(నమస్తే ఉదయం):** షాట్ సర్క్యూట్‌తో గుడిసెతో నిర్మించిన శాంతి స్వామి మందిరం పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన కేటిదొడ్డి మండలం ఇర్కిచేడు గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఇర్కిచేడు గ్రామ శివారులో



గ్రామానికి చెందిన శాంతి స్వామి మఠం ఏర్పాటు చేసుకున్నారు. మఠానికి వచ్చు ప్రజలకు ఆధ్యాత్మికత, ప్రవచనాలు బోధించేవారు. షాట్ సర్క్యూట్ రావడంతో మఠంతో పాటు వంట సామాగ్రి, విలువైన వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. అప్రమత్తమైన నిర్వాహకులు మంట లార్పేందుకు యత్నించారు. సంఘటనాస్థలికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు.

## రైతు రుణమాఫీపై నిరసన తెలుపటానికి ప్రజాభవన్‌కి వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం):**
రైతుల రుణమాఫీ చేయనందుకు ప్రజా భవాన్ని ముట్టడి కార్యక్రమానికి కార్యకర్తలతో వెళ్తున్న రాజేంద్రనగర్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ధర్మారెడ్డి ని రాజేంద్రనగర్ పోలీసులు అదుపులోకి తీసుకుని గృహనిర్బంధం చేశారు.ఈ కార్యక్రమంలోబి ఆర్ ఎస్ నాయకులు కావలి గూడెం గిరిబాబు, అల్లిశేఖర్, మహమ్మద్ ఇద్రీస్, శివ గౌడ్, జి అరవింద్, రాము యాదవ్, సందీప్ రెడ్డి, జనార్ధన్, శ్రావణ్ కుమార్, శ్యామ్ ,దుర్గేష్, పులి నాగేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పొరెడ్డి ధర్మారెడ్డిని అడ్డుకున్న పోలీసులు

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

**గట్టు,సెప్టెంబర్19(నమస్తే ఉదయం):**
మండలపరిదిలోని రాయపురం పాఠశాలలో గ్రామ స్వరాజ్యం 11వ వార్షికోత్సవం సందర్భాని పురస్కరించుకొని గురువారం గురువందనం కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గట్టు ఎంఈఓ నరసింహ హాజరై ప్రసంగించారు.

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం రావాలంటే గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుం దన్నారు. గ్రామంలో పాఠశాలలో సమ సమాజ నిర్మాణానికి బాటలు వేసేది ఉపాధ్యాయులేని ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేసినప్పుడే గ్రామం దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. మంచి నైతిక విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేసినప్పుడు దేశ అభివృద్ధికి ఆ విద్యార్థులు ఉపయోగపడతాన్నారు గట్టుకు చెందిన గ్రామ స్వరాజ్యం అనే సంస్థ గత 11 సంవత్సరాలుగా గట్టు మండల విద్యాభివృద్ధికి తన తోడ్పాటున అందిస్తూ సమాజ నిర్మాణానికి తోడ్పడే ఉపాధ్యాయులను సన్మానిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నందుకు సంస్థ వారికి ప్రత్యేక



అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ మండల విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారుమ దేశానికి పల్లెల్లె పట్టు కొమ్మలన్నారు గట్టు మండలంలో ఉత్తమ సర్వీస్ అందించిన 11 మంది ఉపాధ్యాయులకు శాలువా మెమెంటోతో, ఎం ఇ ఓ నర్సింహులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఎంఇఓ నరసింహ గట్టు కాంప్లెక్స్ హచ్ యమ్ నల్లారెడ్డి, నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్ గ్రామ స్వరాజ్యం అధ్యక్షులు రాజు సాగర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశ్విని, కృష్ణయ్య, కృష్ణమూర్తి, పరుశురాం, రమేష్, నర్సింహగౌడ్, శ్రీనివాసులు, బుడ్డప్ప, వీరేష్, రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





# సృష్టికి మూలం విశ్వకర్మ

### విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు

**మొయినాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం):**
మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో గురువారం భక్తిశ్రద్ధలతో వైభవంగా ఆలయ ప్రాంగణమంతా, మార్మోగిన మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు రాంపల్లి సంతోష్ కుమార్ చారి,ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు హెూమాలు, పూర్ణాహుతి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తులకు ఆలయం వద్ద చిలుకూరు బాలాజీ ప్రధానార్చకులు సి.ఎస్ రంగరాజన్ స్వామి అన్నదాన ప్రభువు అన్నదానం కార్యక్రమం నిర్వ హించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఆయన మాట్లాడుతూ... ప్రజా ప్రయోజన కరంగా వాస్తు ప్రకారం పట్టణాలు, భవనాల నిర్మాణాలు చేపట్టి అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు, మన సంస్కృతిలో విగ్రహాల రూపకల్పనపై భావితరాలకు దిశానిర్దేశం అందించిన మహనీయుడు విరాట్ విశ్వకర్మ అని అన్నారు.

భూమిపై జరిగే నిర్మాణాలన్నింటిలో నైపుణ్యాలు పెంచుకొని విశ్వకర్మలందరూ ప్రగతి సాధించాలని ఆయన అన్నారు. ఈ మాజీ ఎమ్మెల్యే కె.ఎ్రపత్నం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేవెళ్ల ఇన్చార్జ్ బీమ్ భరత్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానయ్య, బిజెపి సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,, కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, మొయినాబాద్ మాజీ ఉప సర్పంచ్ రాజేష్ గౌడ్,కేబుల్ రాజు విరాట్ విశ్వకర్మ జయంతోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు. వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ చారి, వైస్ ప్రెసిడెంట్ రాజగోపాల్ చారి, బిజెపి నాయకులు కృష్ణ చారి నాగభూషన్ చారి, నరహరి చారి, శ్రీహరి చారి, మహేష్ చారి,దర్శన్ చారి,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లజెంట్ పార్క్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా..

### - కార్పోరేటర్ సంగీత

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం):**
ప్లసంట్ పార్కు కాలనీలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తానని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఏం సంగీత గౌరీశంకర్ అన్నారు.

గురువారం అత్తాపూర్ డివిజన్ హైదర్గూడ ప్లీజ్ సెండ్ పార్క్ కాలనీలో నాలా పై కప్పు పనులు అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ కాలనీ ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంగీత మాట్లాడుతూ... డివిజన్లో దశలవారీగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించ డానికి కృషి కాలనీలో కొన్ని ఏళ్ల క్రితం ఎప్పుడో నిర్మించిన



నాలాపై కప్పు పురాతన మై శిధిలాస్తకు చేరిందని మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ నాలా ఉప్పరపల్లి చైతన్య విలాస్ గుండా హైదర్గూడ పలు బస్తీలలో నుండి పెద్ద ఎత్తున ప్రవహిస్తుంది కాబట్టి ప్రమాదం పొంచి ఉందని నేపథ్యంలో వెంటనే జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి 7 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కాలనీవాసులు మాట్లాడుతూ ఎప్పటి కప్పుడు పిలవగానే అందుబాటులో ఉండి మా సమస్యలు తెలుసుకుంటూ చెప్పగానే ఇలాంటి అభివృద్ధి పనులు చేపడుతున్నందుకు చాలా కృతజ్ఞతలు అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నరసింహ మూర్తి, కాలనీ ప్రెసిడెంట్ రాజేశ్వరరావు, కాడెం సుధాకర్, బీటుకూరి సిద్దేశ్వర్, కె రాజు తదితరులు పాల్గొన్నారు.





## మహిళా కానిస్టేబుల్‌కు నివాళులర్పించిన కేటిదొడ్డి ఎస్ఐ, సిబ్బంది

**గద్వాల(కేటిదొడ్డి) సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం):**
కేటిదొడ్డి పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్రావణి(27) బుధవారం నాగార్జున సాగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా గురువారం పెబ్బేర్ మండలం యాపర్ల గ్రామం నందు శ్రావణి పార్థివ దేహానికి గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు కేటిదొడ్డి ఎస్సై బి.శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది పూలమాల చేసి నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రావణి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చులకు గాను రూ.20,000 నగదును అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ.. 2020లో పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా నియామకమైన శ్రావణి మంచి సేవలను అందించారని, శ్రావణి మరణం వారి కుటుంబానికే కాకుండా జిల్లా పోలీసు శాఖకు తీరని లోటు అని అన్నారు. శ్రావణి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని తెలియజేశారు.

### మహిళా కానిస్టేబుల్‌కు నివాళులర్పించిన మార్కెట్ యార్డు చైర్మన్

నాగార్జున సాగర్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కేటిదొడ్డి మహిళాకానిస్టేబుల్ శ్రావణి మృతి చెందింది. గురువారం పెబ్బేర్ మండలం యాపర్ల గ్రామం నందు శ్రావణి పార్థీవదేహానికి గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ నల్లహన్మంతు, గౌడ సంఘం మండలాధ్యక్షుడు యుగేందర్ గౌడ్, నాయకులు పూల మాలవేసి నివాళులర్పించారు. శ్రావణి కుటుంబ సభ్యులకు ప్రగాడసానుభూతి తెలియజేశారు.

**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733